నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శనివారం 08 నవంబర్ 2025
పేజీలు - 08





# పులివెందుల టీడీపీలో ముగ్గురాయి రచ్చ

## అధిష్టానం సీరియస్

- బైరైటీస్ అక్రమ రవాణాపై అధిష్టానానికి ఫిర్యాదులు
- పార్టీకి చెడ్డ పేరు వస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?.. అంటున్న నేతలు
- తగ్గేదే లేదు.. అంటున్న మరో వర్గం
- టీడీపీ ముఖ్యనేతల ఆదేశాలతోనే మైనింగ్ అధికారుల దాడులు
- వేంపల్లి, వేముల మండలాల్లో అక్రమ తవ్వకాలు పరిశీలన..
- యంత్రాలు స్వాధీనం.. అడ్డుకునేందుకు యత్నం




2 పేజీలో

కడప బ్యూరో- మేజర్‌న్యూస్

పులివెందుల తెలుగు తమ్ముళ్లలో ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరింది. అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఎన్ని సార్లు హెచ్చరించినా నేతలు తగ్గేదే లేదు..అన్నట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా ముగ్గురాయి అక్రమ రవాణాను అడ్డుపెట్టుకుని ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ వ్యవహారంపై అధిష్టానం పెద్దలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారి ఆదేశాలతో రెండు రోజులుగా పులివెందుల ప్రాంతంలోని అక్రమమైనింగ్స్‌పై అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం సీఎం బాబు, మంత్రి నారాలోకేష్ నోటీస్‌కు వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై అధిష్టానం నుంచి నేడో..రేపో పులివెందుల నేతలకు పిలుపు రావచ్చు.

### నేడో..రేపో అధిష్టానం నుంచి పిలుపు?..

పులివెందుల నియోజక వర్గ నేతలకు నేడో..రేపో అధిష్టానం నుంచి పిలుపు వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు వీరితో మాట్లాడతారని తెలుస్తోంది.





## ఉనికి కోసమే వైసీపీ నేతల రాద్ధాంతం

5లో

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి

## కడపలో ఘనంగా హాకీ క్రీడాకారులు ర్యాలీ..!

8లో

# కడప చేరుకున్న శ్రీచరణి

### ఘన స్వాగతం పలికిన క్రీడాభిమానులు

### నగరంలో భారీ ర్యాలీ.. స్టేడియంలో ప్రత్యేక సన్మానం



2లో

కడప స్పోర్ట్స్ - మేజర్ న్యూస్

వరల్డ్ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు శ్రీచరణి సొంత జిల్లా కడప చేరుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, అభిమానులు, అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకంగా సిద్ధం చేసిన గుర్రపుబండిపై మేళా తాళాలతో ఊరేగింపు జరిగింది. నగరంలోని పోస్టాఫీస్ సర్కిల్ నుంచి ఆర్డీఓ కార్యాలయం, ఏడు రోడ్లు, ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఎర్రముక్కపల్లి, కలెక్టర్ ఆఫీస్ మీదుగా వైయస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం వరకు ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

### బెంగుళూరు- విజయవాడ హైవే పై

# రైతుల నిరసన



**మైదుకూరు - మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం ఉత్సలవరం గ్రామ సమీపంలో బెంగుళూరు- విజయవాడ హైవే పై రైతుల నిరసన వ్యక్తం చేశారు. రహదారి నిర్మిస్తున్న ఇరువైపులా రైతుల పొలాలు ఉన్నాయని వంతెన ఇరుకుగా నిర్మిస్తున్నారు.. దీనివల్ల ఇబ్బంది పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పనులను అడ్డుకుంటే కేసులు పెడతామని బెదిరిస్తున్నాడని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు రైతులతో కలిసి వంతెన పరిశీలించారు. అనంతరం ఆయన ..మిగతా 2పేజీలో

### దేశభక్తి స్ఫూర్తి మంత్రం..

# వందేమాతరం

### వందేమాతరం గేయ 150వ ఆవిర్భావ దినోత్సవం

### జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామూహిక గేయాలాపన



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** యావత్ భారతావనిలో దేశభక్తిని నింపే స్ఫూర్తి మంత్రం వందేమాతర గేయం అని జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి పేర్కొన్నారు. వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శుక్రవారం 'వందేమాతరం' సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఇన్‌చార్జి ..మిగతా 2పేజీలో

# పులివెందుల టీడీపీలో.. ముగ్గురాయి రచ్చ!

## స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్‌రావ్ శుక్రవారం ముద్దనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసినట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. శుక్రవారం ఆయన ముద్దనూరుకు విచ్చేసి వార్షిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టి, పరిశీలించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## బెంగుళూరు- విజయవాడ హైవే పై రైతుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..ఉచ్చులవరం గడ్డమారుపల్లి కోనాయపల్లి గ్రామాల ప్రజలకు రోడ్డుకు ఇరువైపులా పంట పొలాలు ఉన్నాయి. వంతెన నిర్మిస్తున్న ప్రదేశంలో 1984లో తవ్విన తెలుగుంగా కాలువ ఉండేది. ప్రస్తుతం కాంట్రాక్టర్ నిర్మిస్తున్న వంతెన కాలువ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా నిర్మించడం లేదు. రోడ్డు ఇరువైపులా రైతులు బొప్పాయి అరటి వేరుశెనగ ఉల్లి తదితర పంటల పండిస్తారు కాబట్టి వాహనాలు వెళ్లేందుకు సౌకర్యంగా నిర్మించాలి అని డిమాండ్ చేశారు. ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఉంటేనే రైతు దగ్గర సరుకు తీసుకెళ్లేందుకు వ్యాపారులు ముగ్గు చూపుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పై వెళ్లి అవతలి వైపుకు దిగేందుకు మార్గం ఉండదు కాబట్టి కాంట్రాక్టర్ ఆలోచన చేయాలి. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తామన్న రైతులు తెలిపారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణకు పొలాలు పోగొట్టుకున్న రైతుల వంతెన శాపంగా మార్చవద్దని విన్నవించారు. వంతెన సౌకర్యంగా నిర్మించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్న బిజెపి కన్వీనర్ సుబ్బరాయుడు స్పష్టం చేశారు.

## దేశభక్తి స్ఫూర్తి మంత్రం.. వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ అధికారి వెంకటపతి తోపాటు.. గురుకుల విద్యాలయాల జిల్లా కో ఆర్డినేటర్ ఉదయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కాలంలో.. కోట్లాది మంది భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపిందన్నారు. ఇప్పటికీ దేశ వ్యాప్తంగా అదే గీతాన్ని ప్రతి విద్యాలయాల్లో ప్రథనా గీతంగా అలపిస్తున్నారన్నారు. వందేమాతరం అనేది మన దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ, మరియు సేవాస్ఫూర్తికి ప్రతీక అన్నారు. దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ దేశభక్తి గీతం ఉద్యోగుల్లో కూడా జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్ మాతాకి జై ...అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధికల్పన అధికారి సురేష్ కుమార్, ఏ.ఓ. విజయ్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరిన్టెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప చేరుకున్న శ్రీచరణి

(మొదటి పేజీ తరువాయి)




ఈ ర్యాలీలో క్రీడా అభిమానులు జాతీయ జెండాలను పట్టుకొని పాల్గొన్నారు. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీచరణిని సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాటాడుతూ.. శ్రీచరణి జిల్లా, రాష్ట్ర ఖ్యాతిని నలు దిశల చాటిందని అభిప్రాయపడ్డారు. యువ క్రీడాకారులకు శ్రీచరణి ప్రోత్సాహకంగా, ఆదర్శంగా నిలిచిందన్నారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో కొత్త చరిత్ర మొదలైందని కొనియాడారు. కాగా, అంతర్జాతీయ క్రీడా ప్రతిభకు గుర్తింపుగా శ్రీచరణికి రూ. 2.5 కోట్ల నగదు పురస్కారం, కడప జిల్లా స్వగ్రామంలో ఇంటి స్థలం కేటాయించిన కూటమి ప్రభుత్వ కేటాయించింది. అదేవిధంగా శ్రీచరణికి గ్రూప్-1 ఉద్యోగం ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం ఆదర్శనీయమని క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ వేదికపై మార్మోగిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి, కడప నగర మేయర్ బేగం, క్రికెట్ స్టేడియం చైర్మన్ శ్రవణ్ రాజ్ రెడ్డితోపాటు పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పులివెందుల టీడీపీలో.. ముగ్గురాయి రచ్చ! (కొనసాగింపు)

(మొదటి పేజీ తరువాయి)

పులివెందుల టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వ్యవహరిస్తున్నారు. ఇదే నియోజకవర్గానికి చెందిన భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. వీరిఇరువురి మధ్య సఖ్యత కుదరడం లేదు. ప్రతి అంశానికి ఆధిపత్యపోరు కనిపిస్తోంది. ఏకాభిప్రాయం సాధ్యం కావడం లేదు. టీడీపీ నియోజక వర్గంలో బలపడుతోందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నా నేతలు విభేదాలతో రోడ్డెక్కుతున్నారు. ఈ క్రమంలో నియోజక వర్గ టీడీపీ నేతలు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఈ విషయంపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ పలు పర్యాయాలు హెచ్చరించినా ఫలితం కనిపించడం లేదు. ఏదోక అంశంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, ఒకరి పనికి మరొకరు అడ్డుతగులుతుండటంతో అధికారుల్లో కూడా అసహనం కనిపిస్తోంది. పులివెందుల వ్యవహారం అంటేనే హడలి పోతున్నారు. గతంలో జరిగిన వ్యవహారాలన్ని పక్కనపెడితే తాజాగా ముగ్గురాయి అక్రమ రవాణాను వేదికగా చేసుకుని అధిష్టానానికి ఫిర్యాదులు చేశారు. అధినేత చంద్రబాబు అందుబాటులో లేకపోవడంతో మంత్రి నారా లోకేష్ ఈ విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. కాగా, మైనింగ్ రాష్ట్ర అధికారులకు కూడా ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో మైనింగ్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. ఈ క్రమంలో రెండు రోజులుగా జిల్లా మైనింగ్ అధికారులు వేంపల్లి, వేముల ప్రాంతాల్లోని అక్రమ మైనింగ్స్ గనులపై దాడులు నిర్వహించారు.
వాస్తవానికి పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి, వేముల మండలంలో విస్తారంగా ముగ్గురాయి గనులు ఉన్నాయి. సుదీర్ఘకాలంగా అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తవ్వకాలు మాత్రం ఆగవు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ తవ్వకాలు మరింత ఎక్కువయ్యాయనే ప్రచారం సాగుతోంది. ప్రతిరోజు పదుల సంఖ్య లారీల్లో ముగ్గురాయి నుంచి తరలిపోతోంది. ఇదంతా టీడీపీ నేతల కనుసన్నల్లోనే జరుగుతోందన్నది బహిరంగ రహస్యం. ముగ్గురాయి అక్రమ రవాణా పై నియోజక వర్గ టీడీపీ నేతల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. ఫలితంగా ఒక వర్గం సీఎంకు ఫిర్యాదు చేయడంతో, మరో నేత వర్గీయులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. దీంతో కొద్ది రోజులుగా రెండు వర్గాల మధ్య ఘర్షణా వాతావరణం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్ని ఫిర్యాదులు చేసినా తాము తగ్గేదేలే అంటున్నారు ఒక వర్గం నేతలు. అవినీతి జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోమంటారా? అంటూ ప్రశ్నిస్తున్నారు మరో వర్గం నేతలు. ప్రస్తుతం ఫిర్యాదలు వ్యవహారం అధినేత బాబు దృష్టికి చేరింది. ఈ ఫిర్యాదుల పరంపర క్రమంలో రెండు రోజులుగా వేంపల్లి, వేముల ప్రాంతాల్లోని ముగ్గురాయి అక్రమ గనులపై దాడులు నిర్వహించారు. పోలీసుల సహకారంతో యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ దాడులను అడ్డుకునేందుకు కొంత ప్రయత్నించారు.

**నేడో..రేపో అధిష్టానం నుంచి పిలుపు?..**

పులివెందుల నియోజక వర్గ నేతలకు నేడో..రేపో అధిష్టానం నుంచి పిలుపు వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు వీరితో మాట్లాడతారని తెలుస్తోంది. నేతల మధ్య అంతర్గత విభేదాలపై అధిష్టానం ఇటవల సీరియస్‌గా ఉంది. ఇప్పటికే కడప జిల్లా పార్టీ వ్యవహారాలపై అధినేత నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం.

## పుల్లీవీడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీలో ని పులివెందులలో కోటి సంతకాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి స్థానిక సర్పంచ్ రఘునాథరెడ్డి వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి. నేలటూరి జయరాం రెడ్డి, జడ్పిటిసి ముత్యాలప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి.బాషా,చెన్ను రాజశేఖర్, మస్తాన్ ,రమణారెడ్డి. పోల్ రెడ్డి,బడే సాబ్ ,డాక్టర్ బాబు. కృష్ణారెడ్డి,వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 17 మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేస్తూ తన అనుచరులకు అప్పనంగా అప్పచెప్పేదానికి సిద్ధమయ్యారు. జగనన్న ప్రభుత్వంలో ఐదు మెడికల్ కళాశాలలు పూర్తయి విద్యార్థులు కూడా చేరడం జరిగింది. మరో రెండు మెడికల్ కళాశాలలో పులివెందుల. పాడేరు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేక పోయారు. మిగతా మెడికల్ కళాశాలలు వివిధ దశల్లో పూర్తి అవుతున్న సందర్భంగా అవన్నీ కూడా చౌకగా ఇవ్వడానికి సిద్ధపడ్డారు. దీనికి దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్ కోటి సంతకాల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఆటకెక్కింది. గత జగనన్న ప్రభుత్వంలో 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఇవ్వడం జరుగుతున్నది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రైవేట్ హాస్పిటలకు 4 వేల కోట్ల రూపాయలు బాకీపడ్డం వాళ్లు ఆరోగ్యశ్రీని నిలుపుదల చేయడం వల్ల ప్రస్తుతం సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు జగనన్న 17 మెడికల్ కాలేజీలకు 8479 వేల కోట్లను మంజూరు చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేదానికి సిద్ధమైతే ఇప్పుడు చంద్రబాబు తన అన్యులకు ఇవ్వడం జరుగుతున్నది గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీలో1059. జబ్బులకు మాత్రమే ఉన్నది తర్వాత జగనన్న వచ్చిన తరువాత 3257 రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీలో కలపడం జరిగింది కావున ఇప్పుడు కోటి సంతకాల కార్యక్రమం ప్రజా ఉద్యమంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్నది. కోటి సంతకాలు పూర్తి అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తమ నిరసన తెలియజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ విషయంలో తన పాత్ర వుందంటే కొండారెడ్డి నిరూపించాలి

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన ఆన్లైన్ బెట్టింగ్ విషయంలో తన పాత్ర వుందంటే టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి నిరూపించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొండారెడ్డి తమపై మిడిమిడి జ్ఞానంతో పలు వ్యాఖ్యలు చేశారన్నారు. ఇటీవల ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ లో దొరికిన బుకీలు వైసీపీ వారని ఆరోపించారని, వారిలో హరి అని ఒక వ్యక్తి వెనుక తాను వున్నానని చెప్పడం సరికాదన్నారు. తనకు ఇంతవరకు వ్యక్తిగత డ్రైవర్ లేరని స్పష్టం చేశారు. హరి తమ అనుచయుడే అని కుబేర సినిమా తరహాలో అతడిని కూడా కేసులో ఇరికించారని వివరించారు. మాంసం, జూదం, సారా వ్యాపారాలు వారు చేయరని, అందులో నుండి వచ్చే అదాయాన్ని ఆశించమని తెలిపారని, మరి మీరు ఒక బ్రాహ్మణుడిని చంపడం నిజం కాదా అని ప్రశ్నించారు. గతంలో మీ బంధువు తోపుదుర్తి శేఖర్ లిక్కర్ వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అన్నారు. పలువురు క్రికెట్ బుకీలు గతంలో తమ పార్టీలో వుండి గత ఎన్నికల్లో తమ గెలుపకు కృషి చేశారని, కానీ తమ పార్టీ, తమ మాజీ ఎమ్మెల్యే ఓటమితో వారంతా టిడిపిలో చేరితే వారిని ఎటువంటి లాభాపేక్ష లేకుండానే పార్టీలో చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. అలా పార్టీ మారిన వారిలో ఒక వ్యక్తి కోసం ఇటీవల కొండారెడ్డి టూ టౌన్ సిఐ కి ఫోన్ చేసిన మాట వాస్తవం కాదా అన్నారు. ఇక ఎగ్జిబిషన్ బకాయిల విషయంలో తమ పార్టీ వారు తక్కువ మొత్తం మాత్రమే చెల్లించలేదని, బలరామిరెడ్డి ఫ్రీ టికెట్ అందించిన తరుణంలో మాత్రమే జీఎస్టీ 30 లక్షల రూపాయలు చెల్లించలేదని వివరించారు. ఇప్పటి గుత్తేదారు దాదాపు 80 లక్షలు చెల్లించాలని, దసరా సెలవుల్లో ఏనాడూ ప్రొద్దుటూరు లో వర్షం లేదని, కేవలం వారు మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే విషయంలో సహకరించేందుకే కొండారెడ్డి వర్షం ప్రస్తావన చేశారని విమర్శించారు. కాషినో విషయంలో ప్రొద్దుటూరు లో ప్రత్యక్షమైన పోస్టర్ల పై నంబర్ ఆధారంగా ఎస్పీతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి వారు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై కూడా కుట్ర పన్నితే వర్షం కారణంగా ఆయన తప్పించుకున్నారని గుర్తు చేశారు. త్వరలో అభివృద్ధి పై కూడా చర్చిద్దామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబులేసు, చెన్నమ రాజుపల్లె శ్రీను, పెద్ది రాజు, శివ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానం అంటే ప్రైవేట్ పరము కాదు

### వైసీపీ కోటి సంతకాలతో మెడికల్ కాలేజీల పై రాజకీయం చేస్తుంది
### టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం ఖజనా నుండి ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయకపోగా కోటి సంతకాలు అని మెడికల్ కాలేజీల సాకుతో రాష్ట్ర మంతటా అసత్యాలు పలుకుతున్నారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్సూరు అక్బర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లకు 975 కోట్లు, పీజీ విద్యార్థుల వసతుల నిర్మాణాలకు 700 కోట్లు ఇచ్చారని పీజీ విద్యార్థుల నిధులనుండి 451 దారి మల్లించి రూ.1451 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే నిర్మాణం చేపట్టారని స్పష్టం చేశారు.17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వం ద్వారా పూర్తి కావాలంటే 7000 కోట్లు నిధులు, 10 సంవత్సరాల సమయం పడుతుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీపీపీ విధానం అంటే ప్రేవేట్ కాదని 33 సంవత్సరాలు లీజ్ మాత్రమేనని ఈ విధానము ద్వారా 2026 సం వత్సరముకల్ల 11 మెడికల్ కాలేజీ వినియోగంలోకి వస్తాయని తెలిపారు.వైసీపీ కావాలనే ప్రజల్లో కి పోయి కోటి సంతకాలు అని మెడికల్ కాలేజీల మీద రాజకీయము చేస్తుంది తప్పు! అందులో నిజం లేదన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో 28 మెడికల్ కాలేజీలు నిర్మించారని అందులో కొన్ని పేరు ఉన్న కాలేజీలుగా పేరు గడించాయన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాములో విశాఖ ఉక్కు ప్రేవేటు పరముగా అవుతా ఉంటే వైసీపీ నాయకులు నోరు మెదపలేదని గుర్తు చేశారు.తిరిగి చంద్రబాబు హయాములో విశాఖ ఉక్కు ఆగిందన్నారు.కర్ణాటక,ఉత్తరప్రదేశ్ లో పీపీపీ మోడల్లోనే 24 కాలేజీలు తయార వుతున్నాయని అదేవిదంగా మన ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణం జరుగుతుందన్నారు.

# వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు

### నేటి తరానికి స్ఫూర్తి



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** "వందేమాతరం" అంటూ నినదించిన ప్రజల ధైర్యం బ్రిటిష్ పాలకుల గుండెల్లో భయం పుట్టించిన రోజుల్ని గుర్తుచేసుకుంటూ, వందేమాతరం గేయ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేఎల్‌ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రత్నమ్మ మాట్లాడుతూ, బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర్య సమరంలో ప్రజలకు అపారమైన జోష్, ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. 150 ఏళ్ల క్రితం నవంబర్ 7న ఈ గేయం ప్రజల్లోకి ప్రవేశించి దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి చైతన్యం నూరిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తి వాతావరణాన్ని సృష్టించారు. కరెస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. చంద్రఓబుల్ రెడ్డి విద్యార్థినులను అభినందిస్తూ, దేశభక్తి భావాలు నేటి తరం యువతలో స్ఫూర్తిని రగిలించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని యన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జే.యోనాథన్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం లో విభాగాధిపతులు, బోధనేతరసిబ్బంది, యన్.యస్.యస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# బీ.వో.ఎస్. సభ్యుడిగా వై.వి.యూ. అధ్యాపకుడు డాక్టర్ మృత్యుంజయ రావు



**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు తెలంగాణాలోని సురవరం ప్రతాపం రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లలిత కళా విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) సభ్యుడిగా నియమితులయ్యారు. ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానంద రావు ఆదేశాల మేరకు నామినేట్ చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. సభ్యుడిగా 3 సంవత్స రాలుగా సిలబస్, విధివిధానాల రూపకల్పనలో మృత్యుంజయ రావు సేవలు అందించనున్నారు. కాగా ఈయన ఎంపిక పట్ల విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, ఆ విభాగం అధ్యాపక సిబ్బంది, సహచర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# బూడిద ట్యాంకరు-లారీ ఢీ

### ట్యాంకర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్
### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ విశ్వనాథ్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డులోని ఎస్వీ కళ్యాణ మండపం సమితి పాన బూడిద ట్యాంకరు లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవరు క్యాబిన్ లో ఇరుక్కుపోయాడు. లారీ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు లేవు. సంఘటన స్థలాన్ని సిఐ విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. స్థానికు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ నుంచి ఎర్రమట్టి లోడుతో లారీ నెల్లూరు కృష్ణపట్నం పోర్టుకు ఎర్రగుంట్ల మీదుగా వెళుతుండగా. ఆర్టీపీపీ నుంచి వస్తున్న బూడిద ట్యాంకరు ఎస్వీ కళ్యాణమండపం వద్దకు రాగానే రెండు లారీలు ఎదురు ఎదురుగా బలంగా ఢీకొన్నాయి. రెండు లారీలకు ముందు బాగాన మాత్రమే దెబ్బతింది. క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను పోలీసులు అతి కష్టం మీద బయటకు తీశారు. ఢీకొన్న రెండు లారీలను జెసిబి సహాయముతో వేరు చేశారు. ట్యాంకర్ డ్రైవర్ కు కాళ్లకు గాయాలైనవి వెంటనే 108 వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాచమల్లు ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్ష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మునిసిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి తెలుగు దేశం పార్టీకి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా శుక్రవారం మూడవ రోజు నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు మన్సూర్ ఇలాహి, మండల బీసీ ఉపాధ్యక్షులు జంగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంకా వీరితో పాటు ఈ దీక్షలో సోషల్ మీడియా ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మద్దు సురేష్, జిల్లా మాజీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రసూల్, సుధాకర్, జిల్లా ప్రచార విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయ్యవార్ రెడ్డి ఉన్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి ప్రొదుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు రెడ్డి, ఖాజా మోహిద్దిన్, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధరరెడ్డి, గ్రీవెన్సెల్ నియోజవర్గ అధ్యక్షులు ఉప్పర మురళీధర్, పూసల సంఘం మాజీ అధ్యక్షులు తుపాకుల వెంకట రమణ, తోగట కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చౌడం రవి, వైఎస్‌ఆర్ టియుసి అధ్యక్షులు ఖాజాపీర్, జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షులు గోటూరు వెంకటేష్, వై.యస్.ఆర్.సి.పికి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు భూమి పూజ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని దొరసాని పల్లె గ్రామ పంచా యతీ పరిధిలోని తిమ్మయ్య కాలనీ నందు ఎంజిఎన్‌ఆర్ ఈజిఎస్ నిధులు 25 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు దొరసానిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మతో కలిసి తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మినారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ గణేష్, పంచాయతీ సెక్రటరీ సాంబశివారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, అరవ రాజా, చెంద్రాయుడు, వరదా శివ, సింగరయ్య, బోనం గురివిరెడ్డి, తలారి పుల్లయ్య, తలారి రమేష్, వద్ది ఓబులేసు, మైకేల్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి పంట ఉత్పత్తి సాంకేతికతలపై అవగాహన కార్యక్రమం

### ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్.కృష్ణ ప్రియ



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలంలోని బీచువారిపల్లి గ్రామంలో పత్తి పంట ఉత్పత్తి సాంకేతికతలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో, రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో తాజా ఉత్పత్తి సాంకేతికతలు, పోషక నిర్వహణ, పురుగు–రోగాల నియంత్రణ, నీటి పరిపాలన, వాతావరణ మార్పుల సందర్భంలో అనుసరించాల్సిన పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. పత్తిలో ముఖ్యంగా గులాబి రంగు పురుగు, రసం పీల్చే పురుగులు నియంత్రణపై నిపుణులు సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఎన్జీ రంగ గారి జయంతిని కూడా రైతులు మరియు ఎస్.వి. అగ్రికల్చరల్ కాలేజ్ విద్యార్థులతో కలిసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంట ఉత్పత్తి సాంకేతికతల పై ఉపయోగకరమైన జ్ఞానాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిది అమీర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రజిత పథకం సాధించిన బింగి మనస్విని




**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో కడప జిల్లా తరపున పాల్గొన్న బింగీ మనస్విని రజత పతకం సాధించింది. కడప జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో రెండు బంగారు పతకాలను సాధించిన తరువాత, ఆమె రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యింది. ఈ విజయానికి ఆమె కోచ్‌లు విలియం కెరీ మరియు మహేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కోచ్‌లు ఎంతో సంతోషంతో ఆమె విజయం పట్ల అభినందనలు తెలిపి, భవిష్యత్‌లో మరిన్ని విజయాల కోసం ఆశాభావాలు వ్యక్తపర్చారు.ఈ క్రీడా ప్రతిభ కోసం భవిష్యత్‌లో మరింత శ్రద్ధ తీసుకుని, ఎన్నో పతకాలు సాధించాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ఒకపక్క చదువు మరోపక్క క్రీడలు రెండు శ్రద్ధత నిబద్ధత కష్టపడి పథకాలు సాధించడం ఆమె వెనుక శ్రమ దాగి ఉందని కోచ్‌లు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# భాగ్యలక్ష్మి స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### ఎంఈఓకు వినతి పత్రం అందించిన ఏబీవీపీ నాయకులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అనుమతి పత్రాలు లేకుండా నడుపుతున్నటువంటి "భాగ్యలక్ష్మి పబ్లిక్ స్కూలు" పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వెంకటయ్య కు ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏబీవీపీ ఏపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు అని నమ్ముతున్నటువంటి మన భారతదేశంలో ఈరోజు పోరుమామిళ్ల నగరంలో విద్యార్థుల రేపటి భవిష్యత్తును గాలికి వదిలేసి వారి జీవితాలతో చెలగాటమాడుతూ గత కొన్ని నెలలుగా అధికారుల దగ్గర నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు తీసుకోకుండా "భాగ్యలక్ష్మి పబ్లిక్ స్కూలు" యాజమాన్యం వాళ్ళ ఇష్టారాజ్యంగా పాఠశాలను నడపడం చాలా దారుణం అన్నారు.స్కూలు కి ఎటువంటి పర్మిషన్స్ లేకపోయినా కూడా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్లుగా ఉండడం అమానుషం అన్నారు.ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అనుమతులు లేకుండా నడుపుతున్నటు వంటి ఈ పాఠశాలను సీజ్ చేసి పాఠశాల యాజమాన్యానికి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రానున్న రోజుల్లో ఏబీవీపీ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర,రమణ,సాయి, చందు,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలి




**కొండాపురం మేజర్‌న్యూస్ :** బ్రిటిష్ కాలం నుండి కొండాపురం రైల్వే స్టేషన్ కు గొప్ప చరిత్ర ఉంది. ఇక్కడ అన్ని రైళ్లకు నీళ్లు పట్టేవారు. ఇక్కడ అన్ని రైళ్లకు స్టాపింగ్ ఉండేది. కొండాపురమ ను రైల్వే కొండాపురంగా పిలుచుకోవడం జరుగుతుంది. కరోనా సమయంలో ఇక్కడ రైళ్ల స్టాపింగ్ ఎత్తివేశారు. కేవలం నాలుగు రైళ్లకు మాత్రమే స్టాపింగ్ ఇచ్చారు. కొండాపురం, సింహాద్రిపురం, ఎల్లనూరు మండలాల ప్రజలు రైలు ప్రయాణం చేయాలంటే కొండాపురం స్టేషన్‌కు రావలసి ఉంటుంది . హైదరాబాద్, చెన్నై పోవాలన్న రైలు స్టాపింగ్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. బస్సు ప్రయాణం చాలా ప్రయాసతోను ఖర్చుతోను కూడుకొని ఉంది. రైలు ప్రయాణం సామాన్యునికి అందుబాటులో ఉంటుంది. కాబట్టి కొండాపురం నందు దాదర్ ఎక్స్ ప్రెస్ వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ రైళ్ల స్టాపింగ్ కోసం స్థానిక నాయకులు కృషి చేయాలని కొండాపురం, సింహాద్రిపురం ఎల్లనూరు మండల ప్రజలు కోరుతున్నారు

## క్యాన్సర్ నివారణపై విద్యార్థులకు అవగాహన




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలంలోని నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ చెన్నారెడ్డి ఆదేశాల ప్రకారం వైద్య బృందం ర్యాలీ నిర్వహించి జడ్పీ హైస్కూల్ నందు క్యాన్సర్ వ్యాధిపై పిల్లలకు అవగాహన కల్పించారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ పై అవగహన కల్పించారు. ధూమపానం, మద్యపానం వలన కలిగే అనర్థాల గురించి తెలిపి రొమ్ము గడ్డలు, అధిక రక్తస్రావం, చంకలో గడ్డలు, చీము కారడం , రొమ్ము ఆకారం పెద్దదిగా ఉన్నవారు వీలైనంత త్వరలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం వలన క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ రవీంద్రనాథ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, ఫార్మా సిస్ట లక్ష్మి నీరజ, ఎల్ టీ రేష్మ, సి హెచ్ ఓ ఫరూక్, టౌఫిక్ అలీ,మహేశ్వరీ, శిరీష హెల్త్ అసిస్టెంట్ వెంకట సుబ్బయ్య , అటెండర్స్ షాకీరా, చంద్రాయుడు ఆశాలు సుబ్బలక్ష్మి, సారిక, స్రవంతి పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతో రోగాలు దూరం



**తొండూరు, మేజర్‌న్యూస్ :** తొండూరులో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "డ్రైడే" కార్యక్రమం నిర్వహించి నిల్వ నీటిలో లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారి చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదల నివారణకు పాటించవలసిన చర్యల గురించి,వివరించి ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేసి, దోమల పెరుగుదలను అరికట్టాలని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని దోమలు మంచి నీటిలోనే గుడ్లు పెడతాయి అని, డెంగ్యూ దోమ పగటిపూటనే కూడుతాయి అని తెలియజేశారు. ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ ఆశా కార్యకర్త కుమారి పాల్గొన్నారు.

## రచ్చబండ, కోటి సంతకాల సేకరణ నేడు

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, కమలాపురం నియోజకవర్గంలోని చింతకొమ్మదిన్నె మండలం 16వ డివిజన్ చంద్ర ప్రతాప్ రెడ్డి కాలనీలో శనివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచిమరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి పాల్గనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు ప్రజలందరూ విరివిగా పాల్గొని జయప్రదం చెయ్యాలని మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి,16వ డివిజన్ ఇంచార్జ్ నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు.

## నిరంతర స్ఫూర్తి మంత్రం వందేమాతరం




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం 'వందేమాతరం' సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించి స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్, డి.పి.ఓ సిబ్బంది అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. సిబ్బందిలో జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందేలా చేసింది. భారత్ మాతా కి జై ...అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినదించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , అడిషనల్ ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య , ఆర్.ఐ లు శివరాముడు, సోమశేఖర్ నాయక్, టైటస్, శ్రీశైల రెడ్డి, ఏ.ఓ వెంకటరమణ, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం తారక మంత్రం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయం తారక మంత్రంలా పనిచేసిందని మాజీ రాజ్యసభ సభ్యుడు డా. ఎన్. తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో వందేమాతరం గేయాలోపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా భారతీయులను ఒక్క తాటిపై తెచ్చి జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని పెంపొదించిందన్నారు. రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశ పొలిమేరల నుండి తరిమికొట్టి భారతమాత దాస్య శృంఖలాలు చేదించేందుకు వందేమాతరం స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలో మత, కుల, భాష, ప్రాంత విచ్ఛిన్నకర శక్తులు ప్రబలిపోతున్నాయని, ఈ పరిస్థితిలో భారతీయులను ఏకం చేసే శక్తి వందేమాతరం గేయానికే ఉందన్నారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**కడప ట్రాఫిక్ సి.ఐ జావీద్**




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై ఆర్టీసీ ఆర్.ఎం కార్యాలయం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కడప ట్రాఫిక్ సి.ఐ డి.కె జావీద్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అని అన్నారు. ఒక బస్సు లో సుమారు 40 నుండి 50 మంది ప్రయాణికుల ప్రాణాలు ఒక డ్రైవర్ చేతిలోనే ఉంటాయి, కాబట్టి డ్రైవర్ ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిమ్స్‌లోని ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లో క్యాన్సర్‌పై అవగాహన




**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని సీసీసీ కడప (క్యాన్సర్ కేర్ సెంటర్) లోని ప్రముఖ వైద్యులు డా.అమానుల్లా (సర్జికల్ ఆంకాలజిస్ట్),డా.వంశీ విహారి (మెడికల్ ఆంకాలజిస్ట్),డా. పవన్(రేడియేషన్ ఆంకాలజిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన ప్రారంభ లక్షణాలు,నిర్ధారణ పద్ధతులు,నిరోధక చర్యలు గురించి ప్రజలకు వివరంగా తెలియజేశారు.మొదటి దశలో క్యాన్సర్‌ను గుర్తించడం ఎంత కీలకమో వివరిస్తూ సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా చికిత్స విజయవంతం అవుతుందని సూచించారు.డా.వంశీ విహారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలి. శరీరంలో వచ్చే చిన్న మార్పులను కూడా నిర్లక్ష్యం చేయకూడదు.క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే అది పూర్తిగా నయం చేయవచ్చన్నారు. డా.పవన్ మాట్లాడుతూ, జీవనశైలిలో మార్పులు, సద్వ్యవహారాలు మరియు పౌష్టికాహారం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచడం తమ లక్ష్యమని తెలిపారు. వైద్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఏఎన్ఎమ్‌లు,స్టాఫ్ నర్సులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమం వృధ్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శుక్రవారం బండపల్లి పుల్లారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా కుమారులు చెన్నకేశవ రెడ్డి, శివకేశవ రెడ్డి లు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి, అనాథల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. తన వర్ధంతిని అనాథ వృధ్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య, మడక మారుతి ప్రసాద్, తక్కెల షరీఫ్, డక్కారమేష్, దేరంగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యంతో క్యాన్సర్ నివారణ




**వేంపల్లె మేజర్‌న్యూస్:** వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.సుభాషిణి వెల్లడించారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంక్రమిత, ధీర్ఘకాల వ్యాధులు పెరుగుతున్నాయని, బీపి, షూగర్ తో పాటు క్యాన్సర్ వ్యాధుల కేసులు గణనీయంగా నమోదు అవుతున్నట్లు తెలిపారు. క్యాన్సర్ ని భయపడాల్సిన అవసరం లేదని, ముందే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నోటి, రొమ్ము, గర్భాశయం క్యాన్సర్ లపై రాష్ట్ర ప్రభుత్వం స్క్రీనింగ్ పరిక్షలను ఉచిత సదపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా అనుమాన స్పద లక్షణాలు కనిపిస్తే ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నిహారిక, డా.శాంతి, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాలాపన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అవోపా ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర్యోద్యమంలో స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన భారతదేశంలో కుల, మత బేధాలు లేకుండా ప్రజలు వందే గీతాన్ని ఆలపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, వాసవి బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు పుల్లగూర అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలు కావు.. కోటి గుండె చప్పుళ్లు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం... ఇవి కోటి సంతకాలు కావని, కోటి మంది ప్రజల గుండె చప్పుళ్లు అని ఆ పార్టీ శ్రేణులు వెల్లడించారు. శుక్రవారం జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక పిరమిడ్ నగర్, చౌడమ్మగుడి, చైతన్య స్కూల్ ప్రాంతాల్లో విస్తృత స్థాయి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పడినట్లు ప్రజలకు వివరించారు. పిపిపి విధానం వల్ల వైద్య విద్య, ఉచిత వైద్యం సామాన్యులకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వీటిని తక్షణమే ఉప సంహరించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్యాన్ని ప్రాధాన్యత ఇచ్చిందని, దీనికి నిదర్శనం 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. అయితే వీటిని కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, ప్రజలు వీరి పాలన పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, ఎంపిటిసి భారతీ, నాయకులు సల్మా, ముత్యాల అంజీ, కమతం రాజా, పోలేపల్లి గణేష్, సురేంద్ర, చిలకల ప్రసాద్, ముత్యాల బాబు పాల్గొన్నారు.

## వైసీపీ మైదుకూరు స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా బాలకృష్ణారెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్** బ్రహ్మంగారిమఠం కొత్త బస్వాపురం కు చెందిన భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విజయవాడ తాడేపల్లి లో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో గురువారం వైయస్ జగన్ సమావేశం లో మైదుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా భూమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి నియమించినట్లు తెలిపారు. మా అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నానని అన్నారు. అలాగే నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీపీపీ విధానం రద్దు చేయాలి

**కోటి సంతకాల సేకరణలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తెచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రామిరెడ్డిపల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం వల్ల వైద్య విద్య, ఉచిత వైద్యం సామాన్యులకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వం వీటికి ప్రాధాన్యత కల్పిస్తూ.. నాణ్యమైన, ఉన్నత మైన లక్ష్యాలకు అనుగుణంగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, వీటిని ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఆ విధానాన్ని ఉప సంహరించుకోవాలని, ప్రభుత్వ ఆధినంలోనే వీటి నిర్వహణ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ రాంప్రసాద్ రెడ్డి, పరిశీలకుడు ఎల్లారెడ్డి, ఎంపిటిసి చంద్ర ఓబుల్ రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, రామనర్సింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆంజనేయరెడ్డి, సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టీచ్ టూల్ రిఫ్రెష్ ట్రైనింగ్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో బోధన నాణ్యతను పెంపొందించడంతో పాటు తరగతి బోధనను సాంకేతికతతో అనుసంధానం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన టీచ్ టూల్ రిఫ్రెష్ ట్రైనింగ్ కార్యక్రమం రెండు రోజులపాటు మండల పరిధిలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మండల విద్యా అధికారి గంగిరెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు.రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉమా మహేశ్వరీ మాస్టర్ ట్రైనర్‌గా పనిచేస్తూ ఉపాధ్యాయ పరిశీలకులుగా ఎంపికైన 10 మందికి శిక్షణ ఇచ్చారు.టీచ్ టూల్ యాప్ ద్వారా తరగతిలో బోధన విధానాలు,విద్యార్థుల అభ్యాసం,పాఠ్య నిర్వహణ వివరాలను ఎలా నమోదు చేయాలి అనే విషయంపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అబ్జర్వేషన్లు అక్టోబర్, డిసెంబర్,జనవరి–మార్చ్, మార్చ్–ఏప్రిల్ వరకు మూడు చక్రాల్లో జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించడం,బోధన విధానాల్లో మార్పులు తీసుకురావడం,విద్యార్థుల అబ్యాసాన్ని పెంచడం ఈ ప్రాజెక్టు ఉద్దేశమని పేర్కొన్నారు. సాల్ట్ (సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్) ప్రాజెక్ట్ క్రింద ఈ టీచ్ టూల్ అబ్జర్వేషన్లు నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ తెలిపారు.

## ఉనికి కోసమే వైసీపీ నేతల రాద్ధాంతం

**ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి**



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఉనికి కోసమే వైసీపీ నేతల రాద్ధాంతమని, మహిళా క్రీడాకారులు క్రికెట్లో ప్రపంచ కప్ సాధిస్తే, ప్రభుత్వం వారికి ఏమి ఇచ్చిందని మాట్లాడడం ఏ మాత్రం సరికాదని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రికెట్ టీం కు సారథ్యం వహించిన శ్రీ చరణి చంద్రబాబును, లోకేష్ ను కలవడం జరిగిందని, రెండున్నర కోట్లు నగదు, గ్రూప్ 1 ఉద్యోగం, కడపలో 100 గజాల భూమిని కేటాయించడం జరిగింది అన్నారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. ప్రపంచ క్రికెట్ క్రీడా పోటీల్లో కడపకు చెందిన క్రీడాకారిణి ఉందని శ్రీనివాసరెడ్డి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. మహిళా పక్షపాతి కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, మంచి జరిగినా, చెడు జరిగిన వైసిపి నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక పాలనతో విసిగి, వేసారి 11 స్థానాల కు పరిమితం చేసిన వైసీపీ నాయకులతో చరాద్ధాంతాలకు పరిస్థితిలో కూటమి ప్రభుత్వం లేదని, వైసీపీ నేతల రాద్ధాంతాలకు ఘాటుగా సమాధానమిచ్చారు. ప్రపంచ స్థాయిలో కడపకు గుర్తింపు తీసుకువచ్చిన మహిళ క్రికెట్ టీంకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీపీపీ లో వందేమాతరం వేడుకలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భారతదేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతానికి 150 ఏళ్లు నిండాయని ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీ లో వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబర్ 7వ తేదీన బకింగ్ చటర్జీ రచించారని అన్నారు. వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గీతాన్ని ఇచ్చిన ప్రేరణ స్మరించుకుంటూ తల్లి భరతమాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ,కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా 150వ వందేమాతరం వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఘనంగా 150వ వందేమాతరం జయంతి సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి నేతృత్వంలో మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 150వ వందేమాతరం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. విద్యార్థినుల చేత వందేమాతరం పూర్తి గీతాన్ని పాడించి, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతిజ్ఞ చేయించి, కరపత్రాలను స్వీకరించడం జరిగినది. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమానికి సంబంధించి ప్రత్యేక స్థాయిలో స్ఫూర్తినించిందని వక్తలు వెల్లడించారు. ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబరు 7 వ తేదీన బంకించంద్రఛటర్జీ రచించారని, వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారం అని అర్థమని అన్నారు. గీతాలాపన నందు పాల్గొని విద్యార్థులతో తడి, పొడి చెత్త వేరు చేసి మన స్కూల్ ను, మన ఊరును,మండలం ను, జిల్లా ను రాష్ట్రాన్ని శుభ్రపరిచే మహా యజ్ఞంలో తమ వంతు పాత్ర నిర్వహించడం పై ఆహ్వాన కల్పించడమైనదని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, కేజీబీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి , పంచాయతీ కార్యదర్శులు సత్యవాణి, వెంకటేశ్వర్లు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## దళితులకు పట్టాలు మంజూరు చేయాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామపంచాయతీలోని మల్లువారిపల్లె, రాజుపాలెం గ్రామాలలో భూమి లేని నిరుపేదలు దళితులకు మల్లు వారి పల్లె గ్రామ పొలం సర్వేనెంబర్ 1 నందు గల కొండ వాగూ ఉన్న 100 ఎకరాల బంజరు భూములను వెంటనే సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలు మంజూరు పేద బడుగు బలహీనవర్గాల పేదలకు భూ సౌకర్యం కల్పించాలని టిడిపి రైతుల జిల్లా ఉపాధ్యక్షుడు పామూరి బాలిరెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం కలసపాడు మండల కార్యాలయం నందు తహశీల్దార్ మధురవాణి కి వినతి పత్రం సమర్పించారు. రేవిన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని దళితుల భూములను సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి సాగు భూమి పంపిణీ చేయాలని వారు కోరారు.

## అంతర పంటలతో రైతుకు లాభదాయకం



**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలోని అరటి రైతు మూలి వెంకట్రామిరెడ్డి అరటి తోటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో అరటిలోఅంతర పంటలుగా బెండ, మొటిక, ముల్లంగి, క్యారెట్, బీట్రూట్, అలాగే ఆకుకూరలు మెంతికూర, చుక్కకూర, కొత్తిమీర, ఆవాలు మొదలగు వాటిని వేయడం జరిగింది. అలాగే పంటకు రక్షణగా గాలి నుండి ప్రొటెక్షన్ కోసం చుట్టూ బార్డర్ క్రాప్ గా కంది,జొన్న,వేసుకోవడం జరిగింది. ఇలా వేసుకోవడం ద్వారా పంటను రక్షించడమే కాకుండా, 1నెల రోజులనుండే అంతర పంటల ద్వారా ఆదాయాన్ని రైతులు తీసుకోవచ్చని, తద్వారా పెట్టుబడి తగ్గించుకోవచ్చని, ఆదాయాన్ని పెంచుకోవచ్చని,రైతు మూలి వెంకట్రామిరెడ్డికి,మండల ఇన్చార్జ్ జయ నాయక్ తెలియజేశారు. ఈ అంతర పంటల అవగాహన కొరకు పక్క రైతులైన చెన్న కృష్ణారెడ్డి, వీరబ్రహ్మము, పవన్ కుమార్, ఈశ్వర్ ఎస్, హెచ్, జి, సభ్యురాలు పి లక్ష్మీదేవిలను తీసుకురావడం జరిగింది.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత



**చెన్నూరు మేజర్‌న్యూస్:** రెండవ శనివారం దృష్ట్యా చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్ పై విజయం సాధ్యం

డాక్టర్ సాయి చందన,డాక్టర్ విజయ్ కుమార్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** సకాలంలో స్క్రీనింగ్ మరియు నిరంతర ఆరోగ్య పరీక్షలతోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యం అవుతుందని రూరల్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్ వైద్యులు డాక్టర్ సాయి చందన, డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గ్రామీణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజల జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల షుగర్,బీపీ,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని ముందస్తు పరీక్షల ద్వారా వీటిని నియంత్రించవచ్చునని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆరోగ్య శాఖ చేపట్టిన ఎన్సీడీ 4.0 సర్వే (నాన్ కమ్యూనికేబుల్ డీజీసెస్ సర్వే) ద్వారా ఇంటి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సర్వే కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆరోగ్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు.వీటిలో ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ గుర్తించడానికి అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని వివరించారు.ముందస్తు పరీక్షలు ప్రాణాలను రక్షిస్తాయని ప్రతి వ్యక్తి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి,హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య,రేబాక, శణ్ముఖుడు,మోహన్ రెడ్డి, రెడ్డెమ్మ,వెంకటమ్మ,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్.జి. రంగా జయంతి వేడుకలు



**కడప, మేజర్‌న్యూస్ :** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ఆచార్య ఎన్.జి. రంగా జయంతి" కార్యక్రమం శుక్రవారం నవంబర్ 7న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'ఎన్.జి. రంగా' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ ఎన్.జి. రంగా సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యునిగా ఉండి, రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ లోకి స్థానం పొందారని తెలిపారు. రైతుల సమస్యల పైన గళమెత్తిన ఆచార్య రంగా పాలకులను ఒప్పించి రైతు అనుకూల నిర్ణయాలు వచ్చేలా చేశారన్నారు. రైతు సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు ఆ మహనీయుడు అందించిన సేవలను కొనియాడుతూ విద్యార్థులకు, సిబ్బందికి రంగా గొప్పతనం తెలియచేశారు. రంగా పేరు మీద ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్నాం కాబట్టి రైతులకు సేవలందించి రంగా ఆశయాలను అనుగుణంగా పనిచేయాలని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్.జి. రంగా జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థినులు అనిత, భవాని, మానస, యషీలా, సౌజన్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, డాక్టర్ ప్రదీప్ కుమార్, కుమారి మాధవి, ఎన్. వి. సుబ్బారెడ్డి, పి.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** పోరుమామిళ్ల పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉచిత మినీ వాటర్ ప్లాంటు ను టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రారంభించారు.ఎస్సి బాలుర గృహము లో ఫ్లోరైడ్ నీటి సమస్య వున్నదని గ్రహించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు మినీ ప్యూరిఫైడ్ ప్లాంటును తన సొంత నిధులతో బహుకరించిన ఎంపిటిసి కలవకూరి రమణ.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, సొసైటీ బ్యాంకు అధ్యక్షులు కల్లూరి కృష్ణారెడ్డి, కొండా కృష్ణారెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కల్వకూరి రమేష్, పాపయ్య మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 150వ వందేమాతరం ఉత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వందే మాతరం గీతం విరిచితమై 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా 2025 నవంబరు 7 నుండి సంవత్సరం పాటు ఉత్సవాలు జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వై.ఎస్.ఆర్. ఇంజనీరింగ్%ష్ట్రఎఎ% కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య జి. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గీతం యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ జూన్ 23, 1757 న బెంగాల్ లోని ప్లాసీ మైదానంలో నవాబ్ సిరాజ్ ఉద్-దౌలా, లార్డ్ క్లైవుల మధ్య జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారి చేతిలో ఓటమి చవిచూసిందని గుర్తు చేశారు. ఈ పరాజయం అనంతరం దేశంలోని మిగిలిన ప్రాంతాలను కూడా బ్రిటిష్ వారి వశమైపోయాయని, ఆంగ్లేయుల ఆకృత్యాలను చూసి సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని బెంగాల్ ప్రజ్ఞుడు బకించంద్ర చటర్జీ (1838-1894) సంకల్పించి అనేక వ్యాసాలు, నవలలు రచించారని, అందులో ప్రసిద్ధి చెందిన రచన ఆనందమఠం వాటిలో ఒకటన్నారు. ఈ నవల లోనే జాతీయ గీతం వందేమాతరం ఆవిర్భవించిందని తెలిపారు. అలాగే వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఊహించలేమని, ఆనాడు బ్రిటిష్ వారు 100 ఫిరంగుల ఎత్తి పెడితే మన భారతీయులు వందేమాతరం అనే నినాదంతో 1000 ఫిరంగుల మించిన భయాన్ని బ్రిటీష్ వారిలో పుట్టించారని వి వ రి ం చా ర ు . వందేమాతరం అని పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా నినదించారన్నారు. అంత గొప్ప స్ఫూర్తిని ఉద్యమ కాంక్షను రగిలించిన ఆ శక్తివంతమైన గీతమే మన జాతీయ గీతం అయినది. నర నరాన దేశభక్తిని నింపిన వందేమాతరం గీతం భారతదేశ గొప్పతనం తెలుస్తుందని ఈ సందర్భముగా విద్యార్థులతో వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య జి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణయ్య, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆచార్య సి నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేదర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.న్నారన్నారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకు రాలేకపోయారన్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలను తీసుకు వచ్చారన్నారు. వీటిలో 5 పూర్తి చేసి, మిగిలిన వాటిని వివిధ నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. వైసిపి తలపెట్టిన ఈ కార్యక్రమానికీ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ గళాన్ని సంతకాల రూపంలో తెలియజేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు మునీర్, షేక్షావలి, సునీల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ఎంలో స్వాతంత్ర్యోద్యమ 'వందేమాతరం' మహోత్సవం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వందేమాతరం గేయం రచనకి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఏడాది పాటు వేడుకలు నిర్వహించాలని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు, కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థులు దాదాపు 1200 మంది, ప్రిన్సిపాల్, బోధన,బోధనేతర సిబ్బంది అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం మొదటగా బంగదర్శన్ సాహిత్య పత్రికలో 1857లో వెలువడిందని అనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్ 1896లో మొదటిసారిగా దీనిని ఆలపించినట్లు తెలిపారు. 1905 నుండి ఈ నినాదం బ్రిటిష్ పాలకులపై గట్టి ప్రతిధ్వని సృష్టించి, స్వాతంత్ర్యోద్యమానికి బలం చేకూర్చిందన్నారు. 1950లో వందేమాతరం గేయాన్ని భారత ప్రభుత్వం జాతీయ గీతంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమం స్వరాజ్యం, స్వదేశీ, సమైక్యత వంటి జాతీయ విలువలను ప్రతిబింబిస్తూ దేశభక్తిని రగిలించిందని కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ బి. వంశీ నాయక్, టీ. నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ డీన్ డాక్టర్ విజయ కిషోర్, డీన్లు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌తో రామ్ లక్ష్మణ్ రెడ్డి భేటీ

**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మరియు విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సమావేశం ఘనంగా కొనసాగిందన్నారు. ఈ సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి, విద్యార్థి నాయకులతో సమావేశమయ్యారు. జిల్లా మరియు అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు భారతి రెడ్డికి సంబంధం లేదు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** వైఎస్ భారతి రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని, ఆమె ఎప్పుడూ మదర్ తెరిసాల సేవలోనే ఉన్నారని ఆమెను ఆదినారాయణ రెడ్డి మాట్లాడడం దుర్మార్గమని రాష్ట్ర వైఎస్ఆర్సీపీ సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ అన్నారు, శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, ఆయన సతీమణి భారతి రాజకీయాల్లో ఎప్పుడూ పాత్ర వహించలేధన్నారు, పేరు పొందిన వైద్యుడు కుమార్తెగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోడలుగా, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పటికీ భార్యగా భారతి ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలపైనే దృష్టి పెట్టారు అని తెలిపారు, ఆమె సొంత ఖర్చులతో వేలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ, మానసిక వికలాంగ పిల్లల కోసం విజేత స్కూల్ ద్వారా సేవలు అందిస్తున్నారని అన్నారు, ఆదినారాయణరెడ్డి కుటుంబం రాజకీయాల్లో ఉంది అంటే అది వైఎస్ వలనే అది గుర్తుంచుకోవాలని తెలిపారు.

## ప్రజలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

### వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర దృష్టకరమని వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో ఆయన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వర్గాల పిల్లలకు వైద్య విద్య చేరువ చేయాలని, పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. అయితే ఆ కళాశాల లను ప్రైవేట్ పరం చేసేందుకు సిఎం చంద్రబాబు పిపిపి విధానాన్ని తెచ్చారన్నారు. వీటిపై ప్రజాభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి, గవర్నర్ కు అందజేసి, ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకు రాలేకపోయారన్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలను తీసుకు వచ్చారన్నారు. వీటిలో 5 పూర్తి చేసి, మిగిలిన వాటిని వివిధ నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. వైసిపి తలపెట్టిన ఈ కార్యక్రమానికీ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ గళాన్ని సంతకాల రూపంలో తెలియజేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు మునీర్, షేక్షావలి, సునీల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఘనంగా హాకీ క్రీడాకారులు ర్యాలీ..!

### హాకీ జిల్లా ప్రెసిడెంట్ రవిచంద్ర



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** భారతదేశంలో హాకీ క్రీడ మొదలుపెట్టి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా హాకీ ఇండియా, స్టేట్ హాకీ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు జిల్లాల్లో, మండలాల్లో హాకీ క్రీడాకారులు ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించడంతో గౌరవాధ్యక్షులు ఎ.శ్రీనివాసులు, కడప జిల్లా హాకీ ప్రెసిడెంట్ జె. రవిచంద్ర, జిల్లా సెక్రెటరీఎం. శేఖర్ కమిటీ సభ్యులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వెయ్యడం జరిగింది. అక్కడ కడప జిల్లా పి.ఈ.టి అసోసియేషన్ ప్రవీణకుమార్, శివశంకర్ రెడ్డి, అరుణ కుమారి, జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులైన ఎ. శ్రీనివాసులు, ఎం శేఖర్, జె.రవిచంద్రలను ఘనంగా సన్మానించారు.అక్కడ నుండి మహావీర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కడప జిల్లా పెట్టు అసోసియేషన్, స్పోర్ట్స్ స్కూల్ అన్ని క్రీడాకారులకు సంబంధించిన వారు, స్కేటింగ్ అసోసియేషన్ వారు, ఫుట్బాల్ క్రీడాకారులు పోలీస్ కోచింగ్ కు సంబంధించిన విద్యార్థులు, మెన్ అండ్ వుమెన్ సీనియర్ హాకీ క్రీడాకారులు కోచస్ సుమారుగా 400 మంది పాల్గొని ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ స్కూల్ స్పెషలాఫీసర్ జగన్నాథ్ రెడ్డి, కడప డిఎస్డివో గౌస్ భాషా పాల్గొన్నారు.అక్కడనుండి రిమ్స్ దగ్గర ఉన్న స్పోర్ట్స్ స్కూల్ వద్ద హాకీ క్రీడా నిర్వహించి సీనియర్ క్రీడాకారునిలకు, కడప హాకీ అసోసియేషన్ తరపున వారిని సన్మానించడం జరిగింది.ముగింపు సభలో వారు మాట్లాడుతూ ఈ ర్యాలీకి సహకరించిన వారందరికీ జిల్లా హాకీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## కడపకు చేరుకున్న భక్తి చైతన్య పాదయాత్రకు ఏటూరు రామచంద్రారెడ్డి ఆత్మీయ ఆహ్వానం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 14వ భక్తి చైతన్య పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమల వైపు ప్రారంభమైన పాదయాత్ర 7వ రోజు శుక్రవారం కడపకు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర కమిటీ సభ్యులు, భక్తులను బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏటూరు రామచంద్రా రెడ్డి, ముకుంద రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయంగా ఆహ్వానించారు. భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రత్యేకంగా అల్పాహారం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏటూరు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం సాక్షాత్తు దేవుని సేవ చేసినట్టేనని ఇలాంటి సేవచేసే అవకాశం మాకు దక్కడం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమేనని తెలిపారు. ఈ భాగ్యం అందరికీ దక్కదని, తమకు కలిగిన ఈ అవకాశాన్ని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు తమ వంతు సహాయం అందించడమే కాకుండా వారందరినీ ఉత్సాహపరిచేలా పలకరించడం ఎంతో ఆనందంగా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. ముకుంద రెడ్డి మాట్లాడుతూ భూమి మీద 84 లక్షల జీవ రాసులు ఉన్నాయి వాటికి లేని జీవితం అవకాశం మనుషులకు మాత్రమే ఉందని అటువంటి మనుషులకు బుద్ధి జ్ఞానం కలిగించి తద్వారా భగవంతుని చెంత చేరేందుకు అవకాశం వచ్చిన జన్మ మానవుని జన్మ అని తెలిపారు. కడపలోకి శ్రీ వెంకటేశ్వర స్వామివారి రథాన్ని ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా వచ్చిన ఏటూరు రామచంద్రా రెడ్డి కుటుంబ సభ్యులు, వారి మిత్రబృందానికి పాదయాత్ర కమిటీ సభ్యులు, భక్తులు రామచంద్రా రెడ్డి ఏర్పాటు చేసిన వసతితో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాసమస్యలు సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డి





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్క పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ. టిడిపి ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు. బద్వేల్ స్థానిక టిడిపి కార్యాలయం నందు శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే కొరకు అర్జీల రూపంలో వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కరించేందుకే ఈ కార్యక్రమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా వేదికని ప్రజాసమస్యల పరిష్కార వేదికగా కూటమి నాయకులు ప్రజా దర్బారు కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేమన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయనికి తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసిఇచ్చి మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు వివరించారు. అర్జీలను స్వీకరించిన విజయమ్మ కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బారు కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల నెరవేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

## సాల్ట్ కార్యక్రమంలో టీచర్లకు శిక్షణ ప్రారంభం

### గంగాయపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో రెండు రోజుల తరగతులు ఎంఈఓలు - కరిముల్లా, విజయరెడ్డి




**వల్లూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సపోర్టింగ్ ఆంధ్రాస్ లర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (సాల్ట్) కార్యక్రమం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచడంలో భాగంగా ఉపాధ్యాయుల కోసం టీచ్ టు టూల్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది, దీనిలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని గంగాయపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండు రోజుల సంసిద్ధత తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ-1 ఎస్. కరిముల్లా, ఎంఈఓ-2 విజయరెడ్డి ప్రారంభించి, ఉపాధ్యాయులకు శిక్షణ ప్రాముఖ్యతను వివరించారు, తరగతులు శుక్రవారం విజయవంతంగా నిర్వహించగా, నేడు శనివారం కూడా కొనసాగనున్నాయి, ఈ సందర్భంగా గంగాయపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘునాథరెడ్డి, పెద్దపుత్త హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బషీర్, సీఆర్ఎం టీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## వెటర్నరీ కళాశాలలో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయితీ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస ప్రసాద్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఇందిర, ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ గాయత్రీ, ఇతర బోధకులు, సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వందే మాతరం గీతాన్ని సమూహంగా ఆలపించి, ఆ గీతం యొక్క ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. డా. సి. హెచ్. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ, "వందే మాతరం మన దేశ ఆత్మను ప్రతిబింబించే గీతం అన్నారు. యువతలో దేశభక్తిని పెంపొందించడంలో దీని పాత్ర అపారము" అన్నారు. డాక్టర్ డి ఇందిర, డాక్టర్ గాయత్రీ దేశభక్తి విలువలను ఆచరణలో చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో అందరూ "వందే మాతరం - జై హింద్" నినాదాలు చేస్తూ దేశ సేవకు అంకితభావంతో ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

## 29,30 తేదీలలో కడప బాలోత్సవం 3.0



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఈనెల 29, 30 తేదీలలో నిర్వహించనున్న బాలోత్సవం 3.0ను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వివిధ కళారూపాలకు వేదికగా నిలుస్తున్న ఈ బాలోత్సవంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరిస్తూ వస్తున్నారని పేర్కొన్నా రు. ఇలాంటి సృజనాత్మక, శాస్త్రీయ అవగాహన పెంపొందించే కార్యక్రమానికి బాలోత్సవ నిర్వాహక బృందం చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె తెలి పారు.ఈ సందర్భంగా వైయస్సార్ క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డప్ప గారి శ్రవణ్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ "మొదటి బాలోత్సవం నుంచే మేము భాగస్వాములు. ఈసారి కూడా అదే ఉత్సాహంతో పాల్గొనబోతున్నాం. బాలోత్సవం పిల్లల భవి ష్యత్తుకు విలువైన వేదిక" అని అన్నారు. బాలోత్సవ కమిటీ నాయకులు గోపాల్, నాగముని రెడ్డి, రాహుల్ మాట్లాడుతూ "బాలోత్సవం 3.0 విజయ వంతం కావడానికి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి సహకారం అందుతున్నం దుకు ధన్యవాదాలు" తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభ మైనట్లు తెలిపారు.అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈ వేదికలో విద్యా ర్థులను పాల్గొనేటట్లు చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు శివారెడ్డి, వలసి గాండ్ల సుబ్బరాయుడు, బాలోత్సవ కమిటీ నాయకులు సి.వి. వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ సుందరం, రామకృష్ణారెడ్డి, జనవి జ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, వెంకటేశ్వర్లు, నరసింహ పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : పులివెందుల, జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

